వినికిడి పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-కె.కోటపాడు : స్థానిక సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం వినికిడి సమస్యతో బాధపడుతున్న పలువురుకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. నూరు శాతం వినికిడి సమస్యతో ఇబ్బందులు పడుతున్న పలువురును ప్రముఖ ఆడియాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ వినికిడి పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి 20 వేల రూపాయలు విలువ చేసే వినికిడి యంత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బొంతు మంగపతి రావు సభ్యులు సూర్య రెడ్డి శ్రీనివాసరావు మండల మురళీకృష్ణ కన్నూరు అప్పలనాయుడు ఆర్ దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య పంటల సాగుకు రైతుల్లో అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర-కే.కోటపాడు : రైతులు వాణిజ్య పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఉందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడారు. ఈ సంవత్సరం చెరకు రైతులు తీవ్ర నష్టాల బారిన పడ్డారని వారిని ఆదుకోవాలని చౌడువాడ ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్ ఎమ్మెల్యే ని కోరారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వచ్చే మొక్కజొన్న , కూరగాయలు, పూల సాగును చేపట్టాలని బండారు తెలిపారు. మొక్కజొన్న రెండు మూడు నెలల్లో పంట చేతికొస్తుందని కంపెనీ ప్రతినిధులు నేరుగా పొలాలకు వెళ్లి మొక్కజొన్న కొనుగోలు చేస్తారని అన్నారు. వీటితో భారీగా ఇథనాల్ తయారు చేయవచ్చునని అన్నారు. అలాగే విశాఖ నగరంలో బెంగుళూరు నుండి వచ్చే పూలకు మంచి డిమాండ్ ఉందన్నారు. స్థానిక రైతులు పూల సాగు చేపట్టినట్లయితే బెంగళూరులో కొద్ది రోజులు పాటు రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మండలం నుండి సరఫరా అయ్యే కూరగాయల వల్లే 450 కోట్ల రూపాయల టర్నోవర్ జరిగిందని , అందువల్లనే జిల్లా కలెక్టర్ హార్టికల్చర్ హబ్ గా ప్రకటించడం జరిగిందన్నారు. దీనివల్ల ఉద్యాన సాగుకు వేలాది కోట్ల రూపాయలు సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతులకు మామిడి జీడి నిమ్మ

సపోటా డ్రాగన్ ఫ్రూట్ తదితర పండ్ల మొక్కలు ఉచితంగా అందిస్తున్నామని ఏపీఓ అప్పలరాజు వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు పొలాల్లో ఊట గుంటలు ఏర్పాటు చేయడమే కాకుండా వాటిల్లో చేప లు పెంపకానికి 40 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందని అన్నారు. వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు టెంట్లు ఏర్పాటుతోపాటు మజ్జిగ అందించాలని ఎమ్మెల్యే బండారు సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ నీటిపారుదల విద్యుత్ విద్యాశాఖ ఆరోగ్యం రెవెన్యూ పశుపోషణ పై సంబంధిత అధికారులు వారి యొక్క నివేదికలను సభ్యులకు వివరించారు. ఎంపీడీవో సాంబశివరావు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ తహసిల్దార్ రమేష్ బాబు పలువురు ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఏ.పి. పెన్షనర్స్ కొత్త కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం ఉప- ఖజానా కార్యాలయ పరిధిలో గల ఏ.పి. రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్''కు సంబంధించి క్రొత్త కార్యవర్గాన్ని అనకాపల్లి జిల్లా యూనిట్ వారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం ఓ ప్రకటనలో మీడియాకు తెలిపారు. పెన్షనర్స్ చోడవరం యూనిట్ క్రొత్త కార్యవర్గం వివరాలు : అధ్యక్షులుగా వీరణాల చినబాబు, గౌరవాధ్యక్షులుగా సిరికి దేవానంద్, సహాయాధ్యక్షులుగా వేగి మురళీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా బి.దక్షిణామూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గండి వెంకటరావు, కోశాధికారిగా కె.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కురచా దేముడు, గొర్లి మూర్తి, బుగత కృష్ణ, సహాయ కార్యదర్శులుగా పి.రాజశేఖర్, జి.టీ.కృష్ణ మూర్తి, వి.గోవిందరావు, కార్యనిర్వహక సభ్యులుగా టి.సత్యం, కె.సింహాచలంనాయుడు, వి.రామ చంద్రమూర్తి, కె.వెంకటరావు, ఎ.బి.వి. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షల భయాన్ని విడనాడాలని సూచించారు. భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులకు పేరు తీర్చే విధంగా పది పరీక్షలు రాయాలి సూచించారు. అనంతరం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, జూరెడ్డి ప్రసాద్, పల్లా విలియం కేరి, సంస్థ చైర్మన్ బాలేపల్లి చినబాబు, అధ్యక్షులు టెక్కలి రామకృష్ణ, వెలుగుల అర్జున్ రావు, కంభంపాటి వెంకటరమణ, హెచ్ఎం భవాని, పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులు శర్మ, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయం

గళమెత్తిన చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, ప్రభుత్వాధికారులు

విశాలాంధ్ర-చోడవరం : ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయం కావాలని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, ప్రభుత్వ అధికారులు శనివారం పట్టణంలో ర్యాలీ జరిపి గళమెత్తారు. ప్లాస్టిక్ రహిత నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు విద్యార్థులు, అధికారులు తో కలిపి ప్లాస్టిక్ రహిత నిర్మూలనకు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నిర్మూలన ప్రతి ఒక్కరి ధ్యేయం కావాలని ప్రభుత్వ ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీపీ గాడి కాసమ్మ, స్టేషన్ సీఐ అప్పలరాజు, పంచాయతీ ఈవో నారాయణరావు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు విద్యార్థులు టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అప్పారావు, హై స్కూల్ చైర్మన్ గుమ్మల సత్తిబాబు, టౌన్ పార్టీ పప్పు శ్రీను, పెద అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని లక్కవరంలో గ్రామ సర్పంచ్ శీరంరెడ్డి వెంకటరమణ (శ్రీను) ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలనకు విద్యార్థులు, అధికారులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో ఉప్పారాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు సంబంధించిన సామాగ్రి ను పాఠశాల విద్య కమిటీ చైర్మన్ కర్రి ప్రకాశరావు చేతుల మీదుగా అందజేశారు .విద్యార్థులు బాగా పరీక్షలు రాసి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురళి మోహన్ పట్నాయక్, ఉపాధ్యాయులు సంపత్, శ్రీను, యర్రా చక్రవర్తి, వీరునాయుడు, సత్యం, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌ల నుండి ఇసుకను నిల్వ, లోడ్ చేయుటకు దరఖాస్తులు

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : తూర్పుగోదావరి, శ్రీకాకుళం జిల్లాలోని ఇసుక రీచ్‌ల నుండి ఇసుకను అనకాపల్లి జిల్లా లోని సబ్బవరం మండలం నిల్వ కేంద్రం వద్దకు రవాణా మరియు నిల్వ చేసి, నిల్వ కేంద్రం నుండి వాహనాలలో లోడ్ చేయుట కొరకు లాటరీ పద్ధతిన దరఖాస్తులు కోరడమైనదని కలెక్టర్ మరియు జిల్లా ఇసుక కమిటీ చైర్మన్ విజయ కృష్ణన్ తెలిపారు.అనకాపల్లిజిల్లా నందు ఇసుక రీచ్ లు లేనందు వలన ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు అనకాపల్లి జిల్లాలోని సబ్బవరం మండలంలో తక్కువ మొత్తంలో ఇసుక కావలసిన వినియోగదారులు ఇసుక డిపో ద్వార ఇసుక సరఫరా చేయు నిమిత్తం ప్రైవేట్ వ్యక్తులకు మినరల్ డీలరు లైసెన్స్ ఇచ్చుటకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ, అనకాపల్లి వారు నిర్ణయం తీసుకోవడం జరిగినదని తెలిపారు. టన్ను అమ్మకం ధర 958రూపాయల ప్రకారం అమ్మకాలు జరుపుటకు, వాహనములు వెళ్ళుటకు మరియు వచ్చుటకు సరైన మార్గం గల ప్రైవేట్ స్థలము 4.00 ఎకరములు (లీజు లేదా సొంతం) కలిగి ఉన్న వ్యక్తులు మినరల్ డీలరు లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం వారి విధి విధానాలకు లోబడి పైన పేర్కొన్న ధరకు మాత్రమే ఇసుకను అమ్మవలెనని, స్టాక్ యార్డ్ లు ఏర్పాటు చేయుటకు 2 సంవత్సరముల ఇసుక యార్డ్ నిర్వహణ అనుభవం కలిగిన ఆసక్తి గల వ్యక్తులు మినరల్ డీలరు లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చునని, ఇతర వివరములకు జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి, అనకాపల్లి వారిని (ఫోన్ నెంబరు 9100688822) సంప్రదించవలసినదిగా తెలిపారు.

పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

విశాలాంధ్ర-సబ్బవరం : పదో తరగతి విద్యార్థులకు అనకాపల్లి జిల్లా విద్యాశాఖధికారి గిడ్డి అప్పారావు నాయుడు హాల్ టికెట్స్ పంపిణీ చేసారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను అయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవలిసిన జాగ్రత్తలు వివరించారు. అలాగే విద్యార్థులు అందరూ అత్యధిక ఉత్తీర్ణ శాతం సాదించాలని కోరారు. అలాగే రాష్ట్ర స్తాయిలో అనకాపల్లి జిల్లాని అగ్రస్థానంలో నిలపాలని విద్యార్థులును కోరారు.ఈ సందర్భంగా అయన చేతులమీదుగా విద్యార్థులకు హాల్ టికెట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాసాఖాధికారి-2 రవీంద్రబాబు ప్రధానోపాధ్యాయులు ఎస్.తిరుపతిరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మాకవరపాలెం : బూరుగుపాలెం పంచాయతీ లో ఇటీవల కాలంలో చిటికెల పెద్ద సత్తిబాబు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకోవడం జరిగింది వారికి అయిన ఖర్చుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 24300 రూపాయలు చెక్కు రూపంలో మంజూరు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్సై పాత్రుడు మరియు బూరుగుపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోలిరెడ్డి జోగు బాబు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని బలిజపాలెం గ్రామానికి చెందిన గొర్లు నాగరాజు ఇటావలి పాము కాటుకు గురయ్యి కే జి హెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు చాలా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సెంట్రల్ స్టోర్ డిపార్మెంట్లో పనిచేస్తున్న తోటి కాంట్రాక్ట్ కార్మికులు మరియు పర్మినెంట్ కార్మికులు వారి మంచి మనసుతో ఆలోచించి నాగరాజు కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని నిర్ణయించుకుని, అందరూ సమిష్టిగా సహకరించి రూ. 1,70,000 వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రి శ్రీను, గొర్లి నాగరాజు, జెట్టి నాయుడు, పొట్నూరి ప్రసాద్, మామిడి వరహాలు, ఎర్ర సోంబాబు, కంద రాజు, చిన్ని సోంబాబు, కనుక రావు మరియు తోటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కోటవురట్ల : మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాస్ రావు: బిసి కులాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని మండల తెదేపా అధ్యక్షుడు జానకి శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం తన నివాసంలో కూటమి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటినుండి తెలుగుదేశం పార్టీకి బీసీలు అండగా ఉన్నారన్నారు. వారి అభివృద్ధిని ఆకాంక్షించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు బీసీలకు అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మండలానికి 67 యూనిట్లు బిసి కార్పొరేషన్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. వాటిని గ్రామాల్లో కూటమి నాయకులు చర్చించి సమన్వయంతో అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రతి 60 మంది ఓటర్లకు ఇద్దరు సాధికార మిత్రులను ఎంపిక చేయాలన్నారు. వారిలో ఒకరు మహిళ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, జనార్దన్, లింగం నాయుడు, పీవీ సూర్యరావు, సుంకర బాబ్జి, సూర్య ప్రకాష్, వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లా ఏపీఎన్జీవిఎఫ్ చైర్మన్‌గా దోని కోదండరావు

విశాలంధ్ర-అచ్యుతాపురం : ఉమ్మడి విశాఖ జిల్లా జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ & వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, (ఉమ్మడి) విశాఖపట్నం జిల్లా చైర్మన్‌గా దోని కోదండరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం పాత డైరీఫారం ఆవరణలో ఉన్న (హనుమంతవాక) ఏ.పీ.వి.ఎన్.జి.వి.ఎఫ్.కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ బి. సేవా నాయక్ ఆధ్వర్యంలో, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి గోవిందరాజు అధ్యక్షతన (ఉమ్మడి) విశాఖపట్నం జిల్లా ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరీయన్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో వివిధ హెూదాల్లో పనిచేస్తున్న (వెటర్నరీ అసిస్టెంట్స్, లైవ్ స్టాక్ అసిస్టెంట్స్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ & వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్) మూడు సంఘాల సర్వ సభ్యులు కార్యవర్గ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పూడిమడక గ్రామానికి చెందిన దోని కోదండరావు తిమ్మరాజుపేట గ్రామీణ పశువైద్య కేంద్రంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఏపీఎన్జీవిఎఫ్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కోదండరావును ఉద్యోగులు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

తోటాడ పెద్ద ట్యాంక్ నుంచి 5వ వార్డుకి నీటి సరఫరా

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని తోటాడ గ్రామంలో 5వ వార్డు ప్రాంతానికి నీటి సరఫరా జరిగే హైస్కూలు సమీపంలో ఉన్న చిన్న ఓవర్ హెడ్ ట్యాంక్ మరమ్మతులకు గురికావడంతో సమీపంలోని పెద్ద ట్యాంక్ నుంచి నీటిని సరఫరా చేసేందుకు పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది.ఈ మేరకు పైపు లైన్ పనులను సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు దగ్గరుండి పర్యవేక్షించారు. కోలనీకి సరఫరా జరిగే మెయిన్ లైన్ కు పైపులన్ అటాచ్ చేసి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాము,వార్డు సభ్యులు నాగల దేవి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెంలో రూ.10 లక్షలతో స్మశానవాటిక అభివృద్ధి

విశాలాంధ్ర-మాకవరపాలెం : స్థానిక ఆర్యవైశ్య స్మశానం అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాకవరపాలెం ఆర్యవైశ్య స్మశానం అభివృద్ధి కి పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించ బడింది. మాకవరపాలెం మాజీ జెడ్పిటిసి శేషుకుమార్ ఉప సర్పంచ్ లాలం రాము ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమములో ఆర్యవైశ్య కమిటీ వాళ్ళు పాల్గొన్నారు.

90 మందికి గ్రంధి వాపు పరీక్షలు

విశాలాంధ్ర-మాకవరపాలెం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రంధి వాపు పరీక్షలు నిర్వహించారు. 6 నుంచి 12 ఏళ్లలోపు పిల్లలకు డాక్టర్ ధీరజ్ గ్రంధి వాపు పరీక్షలు చేశారు. మాకవరపాలెం పీహెచ్‌సీ డా. ధీరజ్ నిర్వహించారు. ఎన్ఐడీడీసీపీ ప్రోగ్రాంలో భాగంగా 90 మంది విద్యార్థులకు ఈ పరీక్షలు చేసినట్టు పి హెచ్ సి డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం సీహెచ్ఓ రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీపీగా చోడిపల్లి అప్పలరాజు

విశాలాంధ్ర-యస్.రాయవరం : స్థానిక మండల పరిషత్ ఇన్ చార్జ్ అధ్యక్షుడు గా చోడిపల్లి అప్పలరాజు (అప్పన్న)ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపిపిగా పని చేసిన కోన లోవ లక్ష్మి తన పదవికి వ్యక్తి గత కారణంతో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నారాయణమూర్తికి ఈనెల 3 తేదీన రాజీనామా పత్రాన్ని అందజేశారు. దీనితో వైస్ ఎంపీపీ 2 గుడివాడ ఎంపిటిసి అప్పలరాజుకు నియమించడంతో అ పత్రాలను ఎంపిడిఓ సత్యనారాయణ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-సబ్బవరం : మండల కేంద్రంలోని ఇంటర్ పరీక్షలు ఈ నెల 15 తో ప్రశాంతంగా ముగిసినట్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీ చీఫ్ సూపరింటెండెంట్ వి. సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ ఫస్టియర్ 306 మంది, ఇంటర్ సెకండియర్ కు 323 మంది విద్యార్థులు పరీక్షలు రాసారని చెప్పారు. అలాగే మండల కేంద్రంలో ఇంటర్ పరీక్షలకు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ జూనియర్ కాలేజ్ లో పరీక్ష కేంద్రంలో ఇంటర్ ఫస్టియర్ 278 మంది ఇంటర్ సెకండ్ ఇయర్231 మంది ప్రైవేటుగా 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎన్. రామకృష్ణ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి కర్తవ్యం

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా ర్యాలీలు

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

విశాలాంధ్ర-యలమంచిలి : పురపాలక సంఘంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యలమంచిలి పురపాలక సంఘ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం జరిగే కార్యక్రమాల్లో ఈనెల అంశం అయినటువంటి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, ప్రత్యామ్నాయం వస్తువుల వినియోగం అనే అంశంపై విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో కాంప్లెక్స్ రోడ్, స్టేషన్ రోడ్డు నందు మాస్ క్లీన్లినెస్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి వార్డు నందు పాఠశాల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో వార్డ్ వారిగా ర్యాలీలు, మానవహారం, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద సింగిల్ యూస్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవలసిన వస్తువులపై ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పట్టణంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో మున్సిపల్ ఆఫీస్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ అవగాహన ర్యాలీ మానవహారం ప్రతిజ్ఞ

చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం చైర్పర్సన్ ఆర్ డి ఎంఏ వారు, కమిషనర్ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ ఆటో గ్యారేజ్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలన్న ఆలోచనతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. శనివారం

మండలంలో జగన్నాధపురం గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవగాహన ర్యాలీని కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈర్యాలీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలుకుదాం-స్వచ్ఛ ఎలమంచిలి నియోజవర్గంను తీర్చిదిద్దుదాం అంటూ నినాదాలు చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడి కేంద్రం, జడ్ పిహెచ్.ఎస్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెసి జాహ్నవి, ఆర్డీవో, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల : ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పరిపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. శనివారం కైలాసపట్నం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ

ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతను పాటించారు. చెత్తా చెదారం తొలగించి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో మహిళలు యువకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వస్తువుల వాడకం వల్ల కలిగే అనర్థలను ప్రజలకు వివరించారు. అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఇంటి పనులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మండలంలో వివిధ గ్రామాల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పలు వీధుల్లో పరిసరాలు శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకరత్నం, మహిళా పోలీస్ లలిత కుమారి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, గ్రామ తెదేపా అధ్యక్షులు భీముని మాణిక్యాలరావు, అంగనవాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళలు, యువకుల, డ్వాక్రా వి బి కే లు పాల్గొన్నారు.

మునగపాక: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రం మునగపాకలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి ఎమ్.ఉషారాణి, మండల తహసిల్దార్ ఎస్.ఆదిమహేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని వివరించారు.పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజీ : 2
ఆదివారం 16, మార్చి 2025

శ్రీరాంపురం, వెంకటనగరం గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని వద్దంటూ ర్యాలీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం, వెంకటనగరం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి వై. సత్యనారాయణ ఆధ్వర్యంలో సింగిల్ ప్లాస్టిక్ వద్దంటూ, జూట్ ముద్దంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉండాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-కశింకోట : గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి అని పెద్దలు చెప్పినట్లు నేడు కూటమి ప్రభుత్వం పూజ్య బాపూజీ మాటలు నిజం చేస్తూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారని టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే బాబర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ సూచనలతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం మండలంలోని బయ్యవరం గ్రామంలో నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి బాబురావు, సిబ్బంది, గ్రామ కూటమి నాయకులు, డ్వాక్రా మహిళలు గ్రామంలోని మహిళలు అందరూ కలసి కాలువలను రోడ్లను శుభ్రపరిచారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ మన ఇంటి శుభ్రత విషయం లో మనం ఎంత జాగర్త గా వుంటామో అదేవిధంగా మన పరిసరాల శుభ్రతపై కూడా అ పర్యవేక్షణ ఉండాలన్నారు. కాలువలు రోడ్లు శుభ్రముగా ఉంటే అనారోగ్యం దరిచేరదన్నారు. మన ఆరోగ్యం మన చేతిలోనే వుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సిహెచ్ ప్రసాద్, గుమ్మాల మాణిక్యం సీరం వెంకటలక్ష్మి, గూడెపు ప్రసాద్, గొల్లవిల్లి ప్రవీణ్, కోరిబిల్లి శంకర్, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సబ్బవరం : స్వచ్ఛఆంధ్ర -స్వర్ణాంధ్రా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరిసరాలు పరిశుభ్రత పచ్చదనం పెంపొందించే విధంగా పాఠశాలలో విద్యార్థులను సమాయత్తం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. విధిగా ,బాధ్యతగా ప్రతి నెల 3వ శనివారం అమలు చేయాలని సూచించారు. అలాగే స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పి. పద్మజ పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. సబ్బవరం మేజర్ పంచాయతీ సంపద కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి రామామణి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రా కార్యక్రమంలో ఆమె పాల్గొని పరిసరాలు శుభ్రం చేశారు అనంతరం మొక్కలు నాటారు.స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ జిలాని బేగం పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో ఆయా శాఖల అధికారులు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి. చిన్న కృష్ణ, ఎంఈఓ లు లక్ష్మణరావు, రవీంద్రబాబు, సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, రిజిస్టర్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ శంకర్రావు, సెక్రటరీ కె.శ్రీనివాసరావు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు, వార్డ్ మెంబర్లు పలు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన

స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇచ్చే విధానము, ఐఎస్ఎల్ మరుగుదొడ్లు వాడే విధానము, ర్యాలీలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో యాక్టివిటీస్, మొక్కలు నాటే కార్యక్రమం తదితర 17 అంశాల పై ప్రజలలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.జయప్రకాశ రావు, మండల ప్రత్యేక అధికారి జీవీ లక్ష్మి, మండల విస్తరణ అధికారి సిహెచ్. చంద్రశేఖర రావు, అసిస్టెంట్ ఇంజనీర్లు వర్మ, కచేరి, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని ములకలాపల్లి గ్రామం నందు గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ)లో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మన ఆంధ్రాను స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పంతో అనకాపల్లి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు ప్రకారం ఉదయం 9 గంటలకు నుండి మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) నందు గల రోడ్లు శుభ్రపరిచే కార్యక్రమం

నిర్వహించడమైనదని ఫ్యాక్టరీ సీనియర్ జి.ఎమ్ (అపరేషన్) బి.రామస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఉప తహాశీల్దారు వినయ్ కుమార్ మాట్లాడుతూ మనం పనిచేసే చోటే కాకుండా మనం నివసించే దగ్గర మన చుట్టుప్రక్కల ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా ఏవిధమైన రోగాలకులోను కాకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమములో యలమంచిలి ఉప తహాశీల్దారు వినయ్ కుమార్, మండలంలోగల వి.ఆర్.ఓలు, ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) బి.రామస్వామి, సీనియర్ డి.జి.ఎమ్ (పి.అండ్.ఎ) ఎల్. శ్రీనివాసరావు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

అనకాపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని,

ఇది మనందరి బాధ్యత తుమ్మపాల పంచాయతీ ఈవో ఈశ్వరరావు సూచించారు. శనివారం పంచాయతీలో స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. కార్యాలయ పరిసరాలను శుభ్రం చెసారు. ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనం నివశిస్తున్న, పనిచేస్తున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ప్రతి ఉద్యోగి స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తను విడిదీసే విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణనికి హానికరం అన్నారు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను ప్రతి ఉద్యోగి నిషేదించాలన్నారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు సిబ్బందితొ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చెయించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం : మండలంలో గుడివాడ పంచాయతీ పరిధిలోని కొత్త పోలవరంలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర మండలస్థాయి అధికారులు చెత్త చెదారం తొలగించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ, తహసిల్దార్ జె .రమేష్ బాబు ,సర్పంచ్ దూళి శ్రీనుబాబు, మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు ,గుర్రం రామకృష్ణ,బోట్టా వరహాలు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం ఎస్ .రాయవరంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వెలుగు ఎపిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో పరిశుభ్రత లో భాగంగా పచ్చి మొక్కలు తీయడం జరిగింది .అనంతరం మానవహారం నిర్వహించారు.

ఘనంగా శ్రీనీలంబరీదేవి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని వంగలి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నీలాంబరీదేవి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట శనివారం ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ,వైస్సార్సీపీ పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్ విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్, ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్ లు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కొటాన రాము, సర్పంచ్లు సబ్బవరపు నారాయణమూర్తి, పిల్లల అప్పలనాయుడు, ఎంపీటీసీ గవర తులసి రాజు, కొటాన వెంకటరమణ, యర్ర శ్రీనివాసరావు, వేపాడ సోమునాయుడు, కోట్ని నాయుడు, యడ్ల నాయుడు స్థానిక వైస్సార్సీపీ నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

ఘనంగా రామాలయ ప్రారంభోత్సవం

స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కన్నబాబు,బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర - మునగపాక : స్థానిక దళితవాడలో శనివారం సీతారాముల ఆలయ ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వెలవలపల్లి కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా గ్రామంలో సీతారామాంజనేయ ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.అలాగే వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, సుభాషిణి దంపతులు స్వామికి వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో సీతారామ, వినాయక, సీతారామలక్ష్మణ, ఆంజనేయ సాయినాథ విగ్రహా ప్రతిష్ట జరిగింది.కార్యక్రమంలో ఎలమంచిలి మాజీ ఎమ్మెల్యే, యు.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు), వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బొడ్డేడ ప్రసాద్, నాగ సుభాషిని దంపతులు పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలకు ఖర్చు నిమిత్తం రూ.65వేలను బొడ్డేడ ప్రసాద్ దంపతులు గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావుకు అందజేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు,మాజీ కోసపల్లి రామ్మోహనరావు, వైసీపీ నాయకులు ఆడారి కాశీబాబు, మాజీ జడ్పీటీసీ మళ్ల సంజీవరావు, దిమ్మల సూకరాజు, బీలా లక్ష్మణరావు, గణేష్, కాండ్రేగుల జగన్,ఆలయ కమిటీ సభ్యులు, అంబేద్కర్ కాలనీలో వాసులు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలతోనే జ్ఞానాభివృద్ధి సాధ్యం

విద్యార్థి డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ పూసర్ల సంతోష్

విశాలాంధ్ర-చోడవరం : పరిశోధనలతోనే జ్ఞానాభివృద్ధి సాధ్యమని విద్యార్థి డిగ్రీ కళాశాల ప్రిన్స్ పాల్ పూసర్ల సంతోష్ అన్నారు. చోడవరం శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో నడుపుతున్న విద్యార్థి డిగ్రీ కళాశాలలో బి.ఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, వ్యవసాయ అధ్యాపకురాలు సాసుబిల్లి కుమారి అధ్వర్యంలో వ్యవసాయంలో నైపుణ్య శిక్షణ, క్షేత్ర పరిశీలన కొరకు అల్లూరి జిల్లా చింతపల్లిలోగల డా.వైయస్సార్ హార్టికల్చర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. స్పైసెస్ అండ్ వెజిటబుల్స్, హార్టికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ శివకుమార్ వివిలపల్లి, హార్టికల్చర్ అండ్ ఏ.ఐ.సి.ఆర్పి శాస్త్రవేత్త సిహెచ్. బిందు ఇతర శాస్త్రవేత్తల పర్యవేక్షణలో విద్యార్థులతో ముఖాముఖి సంభాషణలో పాల్గొని క్షేత్ర సమాచారాలు తెలియజేశారు. అక్కడ ముఖ్యంగా పండిస్తున్న అల్లం, పసుపు, మిరియాలు, ఇతర సుగంధ ద్రవ్యాలు అయిన దాల్చిన చెక్క, యాలికలు పంటలలో గల మెలుకువలను తెలిపారు. వాతావరణ పరిస్థితులు, నేల రకాలను బట్టి పంటలు, చుట్టుపక్కల ప్రజలు ఎక్కువగా పండిస్తున్నట్లుగా తెలిపారు. వీటితోపాటు గత రెండు సంవత్సరాలుగా లిచ్చి పంటను బీహార్ వంగడాలను తెచ్చి ఇక్కడ వాతావరణ పరిస్థితులు అనుగుణంగా పండిస్తున్నట్లుగా తెలిపారు. కిందటి సంవత్సరం లిచి పంటలో పూత బాగా రావటంతో మంచి దిగుబడులు వచ్చాయని తెలియజేశారు. వీటితోపాటు ఉద్యానవన పంటలు యొక్క ప్రయోజనాలు గురించి విద్యార్థులకు వివరించారు. వీటితోపాటు చింతపల్లి చుట్టుపక్కల పండిస్తున్న ఉద్యానవన పంటలలోని కొత్త వంగడాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలకు సహాయం అందిస్తున్నట్లుగా

తెలిపారు. ఈ తరహా పరిశీలనలు మరియు నైపుణ్య శిక్షణల వలన విద్యార్థులలో వ్యవసాయం పట్ల ఆసక్తి మరియు నైపుణ్యత మెరుగుపరచడమే ధ్యేయంగా విద్యార్థి డిగ్రీ కళాశాలను నడుపుతున్నామని విద్యార్థులు వ్యవసాయం పట్ల కొంత సమయం కేటాయించినట్లయితే దేశానికి కొంత సహాయం చేసిన వారు అవుతారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూసర్ల సంతోష్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో వేచలపు అర్జునరావు, ఏ.ఓ. చీపురుపల్లి దేముడు, నాయుడు, అదట్రావు రామారావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కళాశాలలో నడుపుతున్న విభాగాలతో పాటుగా వ్యవసాయ విభాగాన్ని కూడా మెరుగుగా అభివృద్ధి పరచాలని ఆసక్తితో కాలేజీని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలి

విశాలాంధ్ర-మాకవరపాలెం: ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ రావు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కను నాటే కార్యక్రమం లో పాల్గొని అనంతరం ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి శనివారం తామరం జంక్షన్ నుంచి మాకవరపాలెం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎంఈఓ మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ శివారెడ్డి ప్రధానోపాధ్యాయులు అచ్యుతరామయ్య ఏపీఓ వరలక్ష్మి, ఏపిఎం మంగ, పంచాయతీ కార్యదర్శి బాలదొర ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆనంద్ మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము అంగన్వాడి సిబ్బంది వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీసీతారామ ఆలయ పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర - మునగపాక: మండల కేంద్రమైన మునగపాక అంబేద్కర్ కాలనీలో శ్రీ సీతారామా ఆలయం పునః నిర్మాణ చర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,శ్రీధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రీ సాయి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాడి శివ,పెంటకోట శ్రీరామ్ మూర్తి,విల్లూరి నర్సింగరావు,కాండ్రేగుల పరదేశి నాయుడు,సూరిశెట్టి దుర్గినాయుడు,విల్లూరి సాయిరాం,బీలా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.